**Namaste Talangana, Hyderabad, July 28 2012**

# ఐటీ రంగానికి ఢోకా లేదు: మంత్రి 'పొన్నాల'




బహుమతులను అందజేస్తున్న మంత్రి పొన్నాల

తెలుగు యూనివర్సిటీ, జూలై 27(టీమీడియా): ప్రతిభ ఉన్న విద్యార్థులకు ఐటీ రంగంలో ఉజ్వల భవిష్యత్తు ఉందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఆధ్వర్యంలో భారతీయ విద్యాభవన్‌లో 8వ తరగతి నుంచి కళాశాల స్థాయి విద్యార్థులకు ఐటీపై క్విజ్ నిర్వహించారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు దోహదపడతాయన్నారు. భవిష్యత్తులో ఐటీ రంగానికి ఎటువంటి ఢోకా ఉండదని మంత్రి స్పష్టం చేశారు. ఐటీ రంగంపట్ల విద్యార్థులు ఆసక్తిని కనబరిచి మంచి ఉద్యోగాలు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా విజేతలకు మంత్రి బహుమతులను అందజేశారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ హైదరాబాద్ రీజియన్ ఉపాధ్యక్షులు వి.మోహన్ తదితరులు పాల్గొన్నారు.